
# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 68 | వరంగల్ | ఆదివారం, 23 నవంబర్ 2025 | పేజీలు : 02

చీరల పంపిణీ షురూ.. | 2



## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా లకావత్ ధన్వంతి

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా లకావత్ ధన్వంతి నియమితులయ్యారు. ఆమె గతంలో వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ గా పని చేసిన విషయం తెలిసిందే. గిరిజన మహిళకు కాంగ్రెస్ అధిష్టానం ప్రాధాన్యత ఇవ్వడంతో లంబాడీలు, ఇతర వర్గాల నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ధన్వంతి భర్త ప్రముఖ వైద్యులు లక్ష్మీనారాయణ నాయక్ కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా సేవలందిస్తున్నారు.

## బయటపడ్డ అవినీతి బాగోతం!

- మిషన్ భగీరథ కార్యాలయంలో అక్రమ వసూళ్లు
- ప్రైవేటు ఉద్యోగి మహేందర్ ఇష్టానుసారం
- ఎట్టకేలకు ఏసీబీకి చిక్కిన డీఈఈ సంధ్యారాణి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:**

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని మిషన్ భగీరథ కార్యాలయం అక్రమ వసూళ్లకు అడ్డగా మారుతుంది. కొనేళ్లుగా సైలెంట్ గా బాగోతం సాగుతుండగ.. డీఈఈ సంధ్యారాణి ఏసీబీకి చిక్కడంతో అసలు అక్రమాల పద్దులు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గతంలో మేము కూడా బాధితులమేనని కొందరు బహిరంగంగా చర్చించుకోవడం విశేషం.

### మహేందర్ ఫోన్ పేతో వెలుగులోకి..

ఎంబి రికార్డు చేయడానికి ఓ కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ శుక్రవారం ఆర్ డబ్ల్యుఎస్ డీఈఈ సంధ్యారాణి ఏసిబి చిక్కింది. ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో దాడులు జరిగాయి. డీఈఈ కార్యాలయంలో పని చేస్తున్న ప్రైవేటే ఉద్యోగి మహేందర్ ఫోన్ పేలో డబ్బులు జమ అయ్యాయి. సంధ్యారాణి, మహేందర్ ఫోన్ లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలుపై కేసు నమోదు చేసి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరు పరుస్తామని డీఎస్పీ రమేష్ తెలిపారు.



### అక్రమ వసూళ్లలో ఆయన దిట్ట!

కార్యాలయంలో పనిచేసే ప్రవేటు ఉద్యోగి మహేందర్ అక్రమ వసూళ్లలో దిట్టగా పేరు పొందారు. గతంలో ఆయన అనేక కాంట్రాక్టర్ల దగ్గర నుంచి అక్రమ వసూళ్లను తీసుకొని అధికారులకు అప్పజెప్పినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఆయన కనుసన్లోనే పనులు సాగేవని, గతంలో ఓ ఏఈకి ఆయన బినామిగా కూడా పని చేశారు. దీంతో మహేందర్ కు ఎక్కడ ఏ విధంగా వసూలు చేయాలో వెన్నతో పెట్టిన విద్యగా మారింది.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






## జనగామలో చీరల పంపిణీ

**పాలకుర్తి వాణి, జనగామ :** పట్టణంలోని ఓం సాయి ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండలంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి ఫంక్షన్ హాల్ పనులను అదనపు కలెక్టర్ (లో బాడీస్) పింకేష్ కుమార్ పరిశీలించారు. నిర్మాణ ప్రగతి, నాణ్యత, ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే సౌకర్యాలపై సమీక్ష నిర్వహిస్తూ, పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహిళలు స్వీయ ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఈ భవనం రూపకల్పన చేయాలని సూచించారు.





## హలో గీతన్న చలో సూర్యాపేట

**పాలకుర్తి వాణి, నర్మేట:** సూర్యాపేటలో 28న జరిగే గీతన్నల రణభేరి కేజీ కేఎస్ రాష్ట్ర నాలుగవ మహాసభకు గౌడన్నలు భారీగా తరలిరావాలని సంఘం మండల అధ్యక్షులు మూల కిరణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గోపగోని సుదర్శన్ గౌడ్ కోరారు. కేసర్ గార్డెన్ నర్మేట్ట మండలం లో గీతన్నల రణభేరి వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీకేస్ జిల్లా నాయకుల గోపగోని యాదగిరి గౌడ్, గొల్లపల్లి మురళి గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు గోపగోని శ్రీధర్ గౌడ్, మోహన్ గౌడ్, భాస్కర్ గౌడ్,రామ్ నరసయ్య గౌడ్, వీరస్వామి గౌడ్, రజినీకాంత్ గౌడ్, భాకర్ గౌడ్, స్వామి గౌడ్, రాకేష్ గౌడ్, కనకరాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ముకుందం గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్,ప్రభాకర్ గౌడ్, భాస్కర్ గౌడ్, యాదగిరి గౌడ్, మనోహర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరేష్ గౌడ్, వేణు గౌడ్, యాదగిరి గౌడ్, శేఖర్ గౌడ్, వివేక్ గౌడ్ రాజు గౌడ్, నర్మేట్ట మండలం లోని గౌడ కులస్థులు, జిల్లా కమిటీ, మండల కమిటీ, గ్రామాల కమిటీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టలు

**పాలకుర్తి వాణి, నర్మేట :** ఉమ్మడి మచ్చుపహాడ్ లోక్యతండ గ్రామపంచాయతీ పరిధిలో పేదింటి ఆడబిడ్డ పెళ్లి సందర్భంగా స్వేరో ఇంటర్నేషనల్ మేడ్చల్ మేడ్చల్ జిల్లా నాయకులు కొంపెల్లి రఘు చొరవతో వాసవిక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి సహకారంతో ఈ పుస్తమట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వేరో ఇంటర్నేషనల్ జనగామ జిల్లా కార్యదర్శి కొంపెల్లి అశోక్ అలాగే స్వేరో మర్చిపోడు గ్రామం మాజీ అధ్యక్షులు లింగాల ప్రశాంత్ కొంపెల్లి కొమురయ్య దేవసింగ్ భానోత్ సాయి ముఖ్య దేవా తదితరులు పాల్గొన్నారు. ఈ పేదింటి గృహ నిర్మాణానికి భీం హోమ్ నిర్వాహకులు కొంపెల్లి రఘు, పోలీస్ డిపార్ట్మెంట్ నర్మేట మండల సిఐ సంతోష్ కుమార్, ఎస్సై పరమేశ్వర్ వారి ప్రత్యేక చొరవతో వరంగల్ కమిషనర్ కిషోర్ సార్ సహకారంతో నిర్మించడం జరిగింది.



## సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడం వల్ల కార్మికుల హక్కులకు అత్యంత ప్రమాదకరంగా ఉన్న ఆ నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల పేరుతో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను నవంబర్ 21 2025 నుండి అమలు చేయాలని నిర్ణయించడం దుర్మార్గమైన చర్య అని,దేశ సంపద సృష్టికర్తలుగా ఉన్న కార్మిక వర్గం గత ఐదేళ్లుగా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అనేక రూపాల్లో పోరాటాలు సమ్మెలు నిర్వహించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంబటి సోమయ్య, వెంకన్న, షేర్ సమ్మయ్య, పెండ్లి భాస్కర్, రాచర్ల రాజు, బోడ యాకయ్య, సోమయ్య, జీడి శ్రీను, జి శోభన్, జి విష్ణు, మైబు తదితరులు పాల్గొన్నారు.

## కోతుల తరిమి కొట్టడానికి రైతు వినూత్న ఆలోచన



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామ రైతు అర్కల సమ్మయ్య తాను వేసిన మూడు ఎకరాల మొక్కజొన్న, వేరుశెనగ పంటను కోతుల గుంపు వచ్చి నాశనం చేస్తున్నాయని రైతు ఆవేదన వ్యక్తులు చేశారు. దీంతో ఆ రైతు పులి బొమ్మ తో పులి వేషధారణ ధరించి కోతులను తరిమి కొడుతున్నారు. రైతుల కష్టాలను ఎవరు పట్టించుకుంటారని కష్టపడి పండించిన పంట మొత్తం కోతుల పాలవుతుందని నానాటికి కోతుల సంఖ్య పెరుగుతుందని రైతు వాపోయాడు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండలంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు చేనేత చీరలను అందించడంతో ప్రభుత్వం మహిళా సంక్షేమం పట్ల ప్రాముఖ్యతనిస్తూ, స్థానిక చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



## సినీ అగ్రనటులతో మాజీ మంత్రి దయాకర్ రావు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** సినీహీరో డైలాగ్ కింగ్ మంచు మోహన్ బాబు సినిమా రంగంలో అడుగుపెట్టి 50 ఏండ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో హైదరాబాదులో వసంతోత్సవ వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. హైద్రాబాద్ పార్క్ హయత్ లో మోహన్ బాబు సినీ రంగ ప్రవేశం జరిగి 50 ఏండ్లు ఐన సందర్భంగా ఈ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సీని హీరో రజినీకాంత్, సినీ నటి నటులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341